నలుగురు రోహింగ్యాల రిమాండ్



హయత్‌నగర్: నకిలీ డాక్యుమెంట్‌లు సృష్టించి నగర శివార్లలో నివసిస్తున్న మయన్మార్ దేశానికి చెందిన నలుగురిని ఎల్‌బీనగర్ ఎస్‌ఓటీ, హయత్‌నగర్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. మయన్మార్ దేశానికి చెందిన మహ్మద్ అర్మాన్ అలియాస్ సయ్యద్ ఉల్ అమైన్, ఆయన భార్య మహ్మద్ రుమానా అక్తర్ అలియాస్ ముస్తక్యూమా సోదరుడు మహ్మద్ నయీం అలియాస్ హైరూల్ అమిన్ 2011లో మయన్మార్ నుంచి దేశంలోకి చొరబడ్డారు. 2014లో అంతకు ముందు అక్కడి నుంచి వచ్చి ఇక్కడ బాలాపూర్‌లో నివసిస్తున్న మహ్మద్ హరీస్ అలియాస్ మహ్మద్ రిజ్వాన్ సహకారంతో మంచాలలోని మీసేవా సెంటర్ నుంచి నకిలీ గుర్తింపు కార్డులు సృష్టించి అధార్ కార్డులు అనంతరం మ్యారేజ్ డిక్లరేషన్ ఇచ్చి రిస్ట్రేషన్ సర్టిఫికెట్లు తీసుకున్నారు. అర్మాన్ సోదరుడు నయీం బాలాపూర్‌లో నివసిస్తున్న మయన్మార్ దేశస్తుడు షోయబ్ మాలిక్ సహకారంతో నకిలీ ధ్రువ పత్రాలతో ఆధార్ కార్డు తీసుకున్నాడు. అనంతరం వారు పలు రకాల గుర్తింపు కార్డులు పొందారు. మహ్మద్ అర్మాన్ నగర శివారులలోకి పెద్దఅంబర్‌పేట్‌లో నివసిస్తూ బ్యాటరీ షాపు నిర్వహిస్తున్నాడు. అయన బార్య రుమానా అక్తర్, సోదరుడు మహ్మద్ నయీంలు ఆయన వద్ద ఉంటున్నారు. వీరు చట్టవిరుద్ధంగా ఇక్కడ నివసిస్తున్నట్లు గుర్తించి ఎల్‌బీనగర్ ఎస్‌ఓటీ పోలీసులు హయత్‌నగర్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి వారిని. వారికి సహాకరించిన మహాద్ అరీస్‌ను అరెస్టు చేశారు. వారికి సహకరించిన మరో నిందితుడు షోయబ్ మాలిక్, మంచాల మండలం ఆగపల్లికి చెందిన మోయిన్ ఉల్ ఉలూం మదర్సా నిర్వాహకుడు ఆయేజ్ పరారీలో ఉన్నారు. నిందితుల నుంచి ఆధార్, ఓటర్ ఐడీ, పాన్, ఏటీఎం, యూఎన్ హెచ్‌ఆర్సీ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు, బ్యాంకు పాస్‌బుక్కులు, చెక్కుబుక్కులు, బర్త్ సర్టిఫికెట్లు, స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

నేడు డయల్ యువర్ డీఎం

చైతన్యపురి: ఆర్టీసీ దిల్‌సుఖ్‌నగర్ సిటి డిపో నుంచి నడిచే బస్సులకు సంబంధించి సమస్యలు సలహాలు స్వీకరించేందుకు బుధవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వదరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మేనేజర్ టి. సమత తెలిపారు. ప్రయాణికులు నేరుగా డీఎంతో మాట్లాడేందుకు 9959226137 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నాగోలు: ఈ నెల 22 హనుమాన్ జయంతి సందర్భంగా కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్‌లో హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో హోమం, హనుమంతుడికి అభిషేకం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు బోల్గం యశ్పాల్ గౌడ్ తెలిపారు. మంగళవారం కొత్తపేటలో హనుమాన్ జయంతికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన విడుదల చేసి మాట్లాడారు. గురువారం పూజల అనంతరం ఒంటి గంటల అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, కిరణ్ కుమార్, వినోద్, తరుణ్ సింగ్, వెంకటేష్, భావన్, సంప్రీత, విష్ణు, మల్లికార్జున్, చక్రిధర్, బాబ్జి పాల్గొన్నారు.

శుభకార్యానికి వెళ్తే బంగారు ఆభరణాల చోరీ

మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య

హస్తినాపురం: బంధువుల శుభకార్యానికి వెళ్లి బంగారు ఆభరణాలు పోగుట్టుకోవడంతో మనస్తాపానికి గురైన ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. చింతల్‌కుంట ఆగమయ్య నగర్‌కాలనీకి చెందిన గోశిక సుదేష్ణ(28)ఈ నెల 16న నాచారంలోని బంధువుల శుభకార్యానికి వెళ్లగా అక్కడ 7తులాల బంగారు ఆభరణాలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. దీంతో మనస్తాపం చెందిన సుదేష్ణ తన బాబుతో కలిసి మంగళవారం తెల్లవారుజామున తాను ఉంటున్న భవనం మూడవ అంతస్తు నుంచి కిందకు దూకింది. తీవ్రంగా గాయపడిన ఆమెను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. బాబుకు గాయాలు కావడంతో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు.

గోవుల అక్రమ రవాణాను అరికట్టాలి

సైదాబాద్: గోవుల అక్రమ రవాణాను అరికట్టాలని అఖిల భారత గోసేవా ఫౌండేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ గురుస్వామి కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గో చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అక్రమ గో రవాణాను అడ్డుకుంటున్న గో రక్షకులపైనే కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. డీజీపీని కలిసిన వారిలో జిగ్నేష్‌దోషి, గౌరి వందన, రాఘవేందర్ ఉన్నారు.

నిండా నిర్లక్ష్యం.. చెరువు కలుషితం

మన్సూరాబాద్ పెద్దచెరువులోకి మురుగునీరు

- దుర్వాసనతో రోగాలబారిన కాలనీలవాసులు
- బహుళ అంతస్తుల నిర్మాణదారుల నిర్వాకం
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు


మురికికూపంగా మారిన మన్సూరాబాద్ పెద్ద చెరువు

మన్సూరాబాద్: ఒకప్పుడు తాగు,సాగు నిరందించి మన్సూరాబాద్ పెద్దచెరువు నేడు మురికి నీరు చేరి కలుషితమై స్థానికులతో దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. పై కాలనీల నుంచి వచ్చే మురుగు వరద కాలువ ద్వారా కలిపి చెరువులోకి వదులుతున్నారు. బహుళ అంతస్తుల నిర్మాణదారులకు జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు, జలమండలి అధికారులు అండగా ఉంటూ మురుగునీటిని చెరువులోకి వదులుతున్నారు. మన్సూరాబాద్ పెద్దచెరువు వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమీప కాలనీలవాసులతో కలిసి పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేకుండా పోతుందని ఆరోపిస్తున్నారు. చెరువులు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాల్సిన అధికారలు వారు దగ్గరుండి చెరువుల్లోకి డ్రైనేజీ మురుగును కలిపి కలుషితం చేయడంపై స్థానికులు మండిపడుతున్నారు. సుమారు 20 కాలనీల వాసులం చెరువులో నుంచి వచ్చే దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వరదకాలువలోకి మురుగు..

చింతలకుంట అండర్‌పాస్‌లోని వరదనీరు చెరువులోకి వెళ్లేందుకు వరదనీటి పైపులైన్‌ను ఏర్పాటు చేశారు. దీనికి సమీపంలోకి డ్రైనేజీ పైపు లైన్ ఉంది. డ్రైనేజీ పైపులోని సిల్ట్ తీయకపోవటంతో తరచూ డ్రైనేజీ పొంగుతోంది. దీనికి తోడు సమీపంలోని బహుళ అంతస్తుల డ్రైనేజీని సైతం చిన్న సైజు డ్రైనేజీలోకి కలపడంతో నిత్యం డ్రైనేజీ పొంగుతూ రోడ్లపై మురుగు పారుతుంది. జలమండలి అధికారులు నూతన డ్రైనేజీ పైపులైన్లు వేయాల్సింది పోయి ఏకంగా డ్రైనేజీ మురుగును వరదకాలువ పైపుల్లోకి కలిపారు. గత కొంతకాలం క్రితమే కలిపినప్పటికి వేసవిలో చెరువు ఎండిపోతుండటంతో అధికారుల నిర్వాకం బట్టబయలైంది. బహుళ అంతస్తుల భవనాల నిర్మాణదారుల ప్రయోజనాల కోసం జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులు వరద కాలువలోకి మురుగునీటికి కలిపి చెరువులోకి వదులుతుండటం దారుణం.

ఘాటైన వాసనతో ఉక్కిరిబిక్కిరి

డ్రైనేజీ మురుగు చెరువులోకి వస్తుండటంతో తీవ్ర దుర్వాసన వస్తుందని సమీప కాలనీలవాసులు పేర్కొంటున్నారు. దుర్వాసనతో వ్యాధుల బారిన పడి ఆస్పత్రులకు పరుగులు తీసి ఆర్థికంగా నష్టపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఘాటైన వసన వస్తోందడటంతో ఊపిరి పీల్చేందుకు ఇబ్బందిగా ఉందని ఉన్నతాధికారులు స్పందించి చెరువులోకి మురుగు వదులుతున్న వారిపై చర్యలు తీసుకుని చెరువు కలుషితం కాకుండా చూడాలని సమీప కాలనీలవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.


వరదకాలువ నుంచి చెరువులోకి వెళ్తున్న డ్రైనేజీ మురుగు

అధికారులు స్పందించాలి



తీవ్ర దుర్వాసన వస్తుండటంతో వాకర్స్‌తో పాటు సమీప కాలనీలవాసులు ఇబ్బందులు పడుతున్నారు. మా అసోసియేషన్ ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ జలమండలి, హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసినా లాభం లేకుండా పోతోంది. ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు స్పందించి చెరువు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలి.

నాంపల్లి రామేశ్వర్, చెరువు వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి

సమస్యల పరిష్కారానికి జెడ్సీతో ఎమ్మెల్యే సమావేశం


జెడ్సీ హేమంత్ కేశవ్‌పాటిల్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చైతన్యపురి: ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మంగళవారం ఈస్ట్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో సమావేశమై నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలపై చర్చించారు. సింగరేణి కాలనీ నుంచి న్యూ గడ్డిఅన్నారం కాలనీ వరకు ప్రవహించే వర్షపు నీటిని పీఅండ్‌టీ కాలనీ రోడ్డు వద్ద ఉన్న రెండు మీటర్ల డయా పైపులైను కలిపాలని సూచించారు. అలాగే పాత డ్రైయిరస్స్ పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కొత్తపేట డివిజన్ పరిధిలోని అంబేడ్కర్ బస్తీలో వరద నీరు పారేందుకు ఔట్‌లెట్ లేక వర్షం నీరు కాలనీలో నిలుస్తుండటంతో బస్తీవాసులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. చంపాపేట డివిజన్‌లోని డిఫెన్స్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల కోసం మరిన్ని నిధులు మంజూరు చేయలని, బైరామల్‌గూడ ఫ్లైఓవర్ కింద ఒక క్రికెట్ నెట్, బాస్కెట్ బాల్ కోర్టు ఏర్పాటు చేయాలని గతంలోనే అనుమతులు తీసుకోవటం జరిగిందని యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు.వీటితో పాటు వివిధ సమస్యలను జెడ్సీ దృష్టికి తీసుకెళ్లగా సమస్యల పరిష్కరానికి చర్యలు తీసుకుంటామని జెడ్సీ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ అశోక్‌రెడ్డి, ఈఈలు కార్తీక్, శ్రీనివాస్, రమేష్‌బాబు, సీపీ శ్రీనివాస్‌యాదవ్, టౌన్ ప్లానింగ్ ఏసీపి శాంనస్ పాల్గొన్నారు.

అహల్యాబాయి జీవిత చరిత్ర ప్రజలకు వివరించాలి

మన్సూరాబాద్: అహల్యాబాయి హోల్కర్ జీవిత చరిత్ర ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమత అన్నారు. అహల్యాబాయి జయంతి వేడుకల కన్వీనర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశం ఆమె పాల్గొని మాట్లాడారు. అహల్యాబాయి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారన్నారు. ఆశ్రమాలు, అనాథ శరణాలయాలు, దేవాలయాలు నిర్మించి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని ఆమె స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామ రంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సమత

పూడికతీత పనులు పూర్తి చేయాలి


పూడికతీత పనులను పరిశీలిస్తున్న పవన్‌కుమార్

నాగోలు: కాలనీలలో వరద నీరు రాకుండా బాక్స్ డ్రైనేజీ లైన్ నుంచి మురికి నీరు సాఫీగా పారేలా పూడిత తీత పనులు చేపట్టాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ అధికారులకు సూచించారు. భారత్‌నగర్ ఫేస్–2, అంబేడ్కర్ నగర్, శివగంగ కాలనీలో మంగళవారం ఆయన పర్యటించి పూడికతీత పనులకు పరిశీలించారు. ఈ సందర్భంగ కార్పొరేటర్ మాట్లాడుతూ.. పాడైపోయిన బాక్స్ డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల కవర్స్ అన్ని మార్పించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. పలు కాలనీ మురుగు నీరు పారుతుందన్నారు. అనంతరం శివగంగా కాలనీ, అంబేడ్కర్‌నగర్‌లో విద్యుత్ తీగలు, వీధి దీపాలు శానిటైజేషన్ సమస్యలు పరిశీలించారు. కార్పొరేటర్ వెంట స్వామి, లక్ష్మీపతి గౌడ్, జంగయ్య, చెన్నయ్య, పవన్, జంగారెడ్డి, మహేందర్ యాదవ్ ఉన్నారు.

ట్రంక్‌లైన్ పనుల పూర్తికి వినతి

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని డ్రైనేజీ ట్రంక్‌లైన్ పనులను వేగంగా పూర్తి చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ నేతృత్వంలో కార్పొరేటర్లు జలమండలి ఎండీ అశోక్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధుయాష్కిగౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేయాలన్నారు. పలు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బందులు పడుతున్నారని, వివిధ కాలనీల్లో డ్రైనేజీ పైపులను ఆధునీకీకరించాల్సి అవసరం ఉందన్నారు. హయత్‌నగర్ పరిధిలోని స్వాతి గార్డెన్స్ వద్ద ట్రంక్‌లైన్ పనుల్లో జాప్యం జరుగుతుందని, బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి బృందావన్ మిడోస్‌కాలనీలో డ్రైనేజీ పనులు వేగంగా పూర్తి చేయాలని కోరారు. వినతి ఇచ్చిన వారిలో కార్పొరేటర్లు దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, రాగుల వేంకటేశ్వర్‌రెడ్డి, సుజాతనాయక్ ఉన్నారు.


అశోక్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇషాకర్‌కు డాక్టరేట్

హయత్‌నగర్: షెకీనా ఫౌండేషన్ ద్వారా గత 33 ఏళ్లుగా దివ్యాంగ విద్యార్థులకు సేవలు అందిస్తున్న షెకీనా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, షెకీనా ఫెలోషిప్ పాస్టర్ చింతల ఇషాకర్‌కు డాక్టరేట్ వరించింది. ప్రముఖ పారిశ్రామికవేత్త పాటూరి జాన్‌పాల్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. స్వయంగా దివ్యాంగుడైన ఇషాకర్ తన వైకల్యంతో కుంగిపోకుండా తోటి దివ్యాంగులకు సేవలందించి వేల మంది దివ్యాంగులకు మార్గం చూపిన వ్యక్తి ఇషాకర్ అని జాన్‌పాల్ అన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు బైబిల్ బోధన మార్గాన్ని ఎంచుకుని ఎందరికో ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. బాప్టిస్ట్ చర్చి పాస్టర్ గొల్లపల్లి మోసెస్, మండల క్రిస్టియన్ అసోషియేషన్ కార్యదర్శి కిషోర్‌బాబు, తుర్కయాంజాల్ పాస్టర్స్ అసోషియేషన్ జాయింట్ సెక్రెటరీ ఏలియారాజు, షెడ్రక్, రూతమ్మ, ప్రసన్న పాల్గొన్నారు.


డాక్టరేట్ అందుకుంటున్న ఇషాకర్

ప్రభుత్వ స్థలంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి

మన్సూరాబాద్: డివిజన్ పరిధి సహారా స్టేట్స్‌కాలనీ ప్రధాన గేట్‌కు వెళ్లే దారిలో ఉన్న ప్రభుత్వ స్థలంలో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయాలని కమలానగర్‌కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కోరారు. జిమ్ ఏర్పాటులో జాప్యంపై మంగళవారం కాలనీవాసులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయతిన్చడంతో అడ్డుకుని జీహెచ్‌ఎంసీ స్థలమని బోర్డు ఏర్పాటు చేయించామన్నారు. మళ్లీ కబ్జాదారులు కబ్జాకు యత్నిస్తున్నారని గుర్తించి జీహెచ్‌ఎంసీ కమిషనర్, ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినా అధికారులు జాప్యం చేయటంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ఉన్నతాధికారులు స్పందించి త్వరితగతిన ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు వనం శాంతికుమార్, సత్యనారాయణ, సుదర్శన్, మహేష్ కోరారు.

అన్నదానం

ఎల్‌బీనగర్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సాహెబ్‌నగర్ ఉమా రామలింగేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ ముద్దగౌని సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో ముద్దగౌని లక్ష్మీప్రసన్నగౌడ్, రంజిత్‌గౌడ్, మనీష్‌గౌడ్, కోటేష్, నరేందర్, శాండీ, భాను, సోను, శివ పాల్గొన్నారు.

నల్ల చట్టాలను రద్దు చేయాలి

వనస్థలిపురం: రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను పూర్తిగా రద్దు చేసి, రైతు పండించిన పంటకు రైతులే గిట్టుబాటు ధరలను నిర్ణయించేలా చట్టం చేయాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ హయత్‌నగర్ మండల సమితి ఆధ్వర్యంలో వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఏఐటీయూసీ కార్మికుల సంక్షేమం కోసం అనేక పోరాటాల ద్వారా సాధించిన 42 కార్మిక చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు లాభదాయకంగా మారుస్తూ వాటిలో 28 చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిన విధానం కార్మికుల శ్రమను దోచుకునే విధంగా ఉందని విమర్శంచారు. వామపక్ష కార్మిక సంఘాల డిమాండ్లను జూలై లోపు పరిష్కరించకపోతే, జూలై 9న దేశవ్యాప్తంగా భారత్ బంద్ నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రమావత్ సక్రు, ఎస్.శ్రీదేవి, మర్రి శోభన్, కే.సుజాత, భాగ్యమ్మ, ఎం.కృష్ణ, జి.నాగరాజు, శ్రీను, కిరణ్, జ్యోతి, మంగ, జయంత్, అంకన్న, కృష్ణ పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న ఏఐటీయూసీ నాయకులు

పాఠశాలలో సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు


సేఫ్టీ గ్రిల్స్ ప్రారంభోత్సవంలో వాసవిక్లబ్ ప్రతినిధులు

వనస్థలిపురం: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన రెండు అంతస్తుల భవనానికి విద్యార్థుల భద్రత కోసం వాసవి క్లబ్ వనస్థలిపురం ఆధ్వర్యంలో సేఫ్టీ గ్రిల్స్‌ను ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయురాలు దుర్గలత అభ్యర్థన మేరకు రెండు అంతస్తు బాల్కనీలలో రూ. లక్ష ఖర్చుతో ఏర్పాటు చేసిన సేఫ్టీ గ్రిల్స్‌ను క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రాజెక్ట్ చైర్మన్ అత్తులూరి మల్లికార్జున రావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ విట్టా సాయిమోహన్, క్లబ్ అధ్యక్షుడు అల్వాల మురళీధర్‌గుప్తా, ఉషారాణి, సరాబు అనంతం, విట్టా దూరయ్య, చంద్రమౌళి గుప్తా, విజయలక్ష్మి పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యలు పరిష్కారం


బోర్‌వెల్‌ను ప్రారంభిస్తున్న మొద్దు లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి ఎన్జీవోస్ కాలనీలోని స్వామి వివేకానంద పార్కులో రూ.8.10 లక్షలతో వాటర్ బోర్‌వెల్ పనులను మంగళవారం కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జగన్‌రెడ్డి, శ్రీధర్‌రావు, వీరస్వామిగౌడ్, శరత్‌కుమార్, జైపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మధుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు.

- సచివాలయనగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన కాలనీ కమిటీ సభ్యులు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మంగళవారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

నిర్మాణంలో ఉన్న అన్ని భవనాలు తనిఖీలు చేస్తాం

చాదర్‌ఘాట్: నగర కమిషనర్ ఆదేశాల మేరకు మలక్‌పేట సర్కిల్–6లో నిర్మాణంలో ఉన్న అన్ని భవానాలను టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహిస్తామని డీసీ జయంత్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్మాణంలో సెల్లార్ల తవ్వకాలు ఉంటే అనుమతులు ఉన్నాయా.. లేదా, ప్లాన్ కనుగుణంగా సెట్ బ్యాక్‌లు ఉన్నాయా లేదా అన్ని పరిశీలిస్తామన్నారు. వర్షాకాలం దృష్ట్యా కొత్తగా సెల్లార్ల తవ్వకాలకు అనుమతులు ఇవ్వరాదని టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.


డీసీ జయంత్

వ్యక్తి అదృశ్యం

హస్తినాపురం: ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. శారదనగర్‌కాలనీలో నివాసముంటున్న సాగురి రమేశ్(56) సోమవారం సాయంత్రం ఇంట్లోనుంచి బయటికి వెళ్లి ఎంతకీ తిరిగి రాలేదు. ఆందోళనకు గురైన భార్య విజయలక్ష్మీ బంధువులు, స్నేహితులతో ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది.


సాగురి రమేశ్

అన్ని కాలనీలకు తాగునీటి సౌకర్యం కల్పిస్తా


పైపులైన్ పనులు ప్రారంభిస్తున్న నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్: డివిజన్‌లోని అన్ని కాలనీలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. ఆర్టీసీ మజ్దూర్ కాలనీలో మంగళవారం ఆయన తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడారు. గత నాలుగున్నర ఏళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సమస్యలను పరిష్కరించామని కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్యనాయక్, నర్సింహచారి, చంద్రశేఖర్‌రెడ్డి, రమేష్, అజ్జు, మూర్తి, నర్సింగ్, నారాయణ, వెంకటేష్, సాయికృష్ణ పాల్గొన్నారు.

మార్కెట్ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం

చాదర్‌ఘాట్: మలక్‌పేట వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని అందులో ఎస్‌జీఎస్ దామోదర్ కృషి అమోఘమని హైదరాబాద్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ మల్లేశం అన్నారు. మంగళవారం మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహించిన ఎస్‌జీఎస్ దామోదర్ పుట్టినరోజుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నగరంలోనే హైదరాబాద్ మార్కెట్ అభివృద్ధి పథంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ప్రసాదరావు, గ్రేడ్–1 అధికారి చిలుక నర్సింహారెడ్డి, ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి ముఖరమ్, వ్యాపారుల అసోషియేషన్ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ, ఉద్యోగులు పాల్గొన్నారు.


ఎస్‌జీఎస్ దామోదర్‌ను సన్మానిస్తున్న మల్లేశం

నేడు చంటిపిల్లలకు టీకాలు

మన్సూరాబాద్: మన్సూరాబాద్ ప్రభుత్వ పట్టణ ఆసుపత్రి ఆధ్వర్యంలో నాగోలు డివిజన్ పరిధి రాక్‌టౌన్‌కాలనీ కమ్యూనిటీహాల్లో చంటిపిల్లలకు ఉచితంగా వాక్సినేషన్ (టీకాలు) క్యాంపు నిర్వహిస్తున్నట్లు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వినోద్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు క్యాంపు ఉంటుందన్నారు. అంతేకాక కేంద్రప్రభుత్వ అందజేస్తున్న ఆయుష్మాన్‌భారత్ హెల్త్ కార్డుల నమోదు ఉంటుందని స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.